కన్నీటి వరద

- ఐదో రోజూ ముంపులోనే వరి పొలాలు మరొక అల్పపీడనంతో
- రైతన్న గుండెల్లో గుబులు

ఇటీవల కురిసిన భారీ వర్షపు నీరు ఒక పక్క, మరోపక్క వరద నీరు వరి పొలాల్లో చేరి పంటలు నానుతున్నాయి. గుడివాడ, పామర్రు నియోజక వర్గాల్లో ఐదు రోజులు గడిచినా ఇంత వరకు పంట పొలాల్లో చేరిన వరద నీరు బయటకు పోలేదు. బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఓ మోస్తరుగా కురిసిన వర్షంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

గుడివాడరూరల్: నందివాడ మండలంలో బుడమేరు ఉధృతికి పుట్టగుంట, చిన లింగాల, చేదుర్తిపాడు, అరిపిరాల, రామాపురం, ఇలపర్రు, కుదరవల్లి గ్రామాల్లో పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయి. వరి పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. పొలాల్లో ఉన్న నీరు బయటకు వచ్చే సరికి వరి పైరు కుళ్లిపోయి పనికి రాకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బయటపడుతున్న పంట పొలాలు

పామర్రు(తోట్లవల్లూరు): లంక గ్రామాలను ముంచెత్తిన కృష్ణమ్మ వరద బుదవారం నాలుగు లక్షల క్యూసెక్కులకు తగ్గడంతో వరద నీటి నుంచి పంట పొలాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. కృష్ణానది గర్భంలో పాములలంక, పిల్లివానిలంక, తుమ్మలపచ్చికలంక, కాళింగదిబ్బలంక, తోడేళ్లదిబ్బలంక, పొట్టిదిబ్బలంక, ములకలపల్లిలంక, కనిగిరిలంక గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో 1,133 కుటుంబాలు, 3,124 మంది జనాభా ఉన్నారు. వ్యవసాయం, పశుపోషణే ఆధారంగా ఆయా గ్రామాల ప్రజలు జీవనం సాగిస్తుంటారు. కృష్ణా కరకట్ట వెంబడి రొయ్యూరు, వల్లూరుపాలెం, తోట్లవల్లూరు, భద్రిరాజుపాలెం, చాగంటిపాడు, కళ్లంవారిపాలెం, దేవరపల్లి, గురివిందపల్లి, ఐలూరు గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల రైతులు లంకల్లోని వేలాది ఎకరాల్లో వాణిజ్య పంటలైన కంద, పసుపు, అరటి, తమలపాకు, చెరకు, కూరగాయలు, బొప్పాయి, జామ వంటి పంటలను పండిస్తారు. ఉద్యానశాఖ అంచనా ప్రకారం సుమారు 5,300 ఎకరాల్లో ఆయా పంటలను రైతులు సాగు చేస్తున్నారు. లంకల్లో సాగవుతున్న పంట పొలాలను వరద నీరు చుట్టుముట్టింది.



గుడివాడ మండలంలో వరదనీటిలో పంట పొలాలు

దెబ్బతిన్న పంటలు

వరద బీభత్సానికి నదీ పరివాహక ప్రాంతాల్లోని వాణిజ్య పంటలన్నీ పూర్తి స్థాయిలో దెబ్బతిన్నాయి. వల్లూరుపాలెం లంకలో వరద ముంపునకు గురై వరద నీటి నుంచి బయట పడిన పసుపు పంటలను చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు. పసుపు పంట వేసి మూడు నెలలు అయిందని, ఇప్పటి వరకు ఎకరానికి రూ.1.50 లక్షల వరకు ఖర్చు చేశామని వరద కారణంగా పంట పూర్తిగా పాడైపోయిందని రైతులు వాపోతున్నారు. ఈ నష్టాన్ని ప్రభుత్వం అంచనా వేసి రైతులకు పంట నష్టం ఇప్పించాలని వేడుకుంటున్నారు. మండలంలోని భద్రిరాజుపాలెంలో వేసిన కంద పంట వరద నీటి నుంచి బయట పడింది. రెండు మూడు రోజులు నీళ్లలోనే పంట నాని ఉండటంతో దుంప కుళ్లే ప్రమాదం ఉంటుందని రైతులు తెలిపారు.

కొనసాగుతున్న పునరావాస కేంద్రాలు

తోట్లవల్లూరు, వల్లూరు పాలెం, చాగంటి పాడు, భద్రిరాజుపాలెంలో లంక గ్రామాల వరద బాధితుల పునరావాస కేంద్రాలు బుధవారం కూడా కొనసాగాయి. స్థానికులతో పాటు పలు స్వచ్ఛంద సేవా సంస్థలు, క్లబ్ సభ్యులు దాతల సహకారాలతో వరద బాధితులకు ఆహారం, తాగునీరు తదితర సౌకర్యాలను సమకూర్చుతున్నారు. వరద పూర్తి స్థాయిలో తగ్గే వరకు వరద బాధితుల కోసం పునరావాస కేంద్రాలను నిర్వహించనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

రైతులను ఆదుకునేందుకు చర్యలు

వ్యవసాయశాఖ ఏడీఏ రమాదేవి

గుడివాడ రూరల్: గుడివాడ నియోజకవర్గంలో వర్షాలకు వరిపంట దెబ్బతిని నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని వ్యవసాయశాఖ ఏడీఏ రమాదేవి తెలిపారు. గుడివాడ, నందివాడ మండలాల్లో వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు, అధికారులతో కలసి నీట మునిగిన పంట పొలాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గుడివాడ మండలంలోని దొండపాడులో నీట మునిగి కుళ్లిపోయిన వరి పంటను ఏడీఏకు ఆ గ్రామ రైతులు చూపించి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ చాలా గ్రామాల్లో వరిపంట నీట మునిగి నీరు బయటకు పోయే అవకాశం మార్గం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీలైనంత త్వరగానే నీటిని బయటకు పోయే మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు. ఎవరూ అధైర్యపడవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఓ అనంతలక్ష్మి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ కె.నాగేంద్ర, మచిలీపట్నం ఏఆర్ఎస్ పి.శ్రీలత, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కె.లహరి పాల్గొన్నారు.



గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడులో చెరువును తలపిస్తున్న వరి పొలాలు

వర్షం నీటిలో కుళ్లుతున్న వరి

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండలంలో కురిసిన భారీ వర్షాలకు వరి పొలాలు వర్షపు నీటిలో రోజుల తరబడి మునిగి ఉన్నాయి. దీంతో వరి పైరు కుళ్లిపోవటంతో రైతులకు తీరని నష్టం వాటిల్లింది. ఇదిలా ఉంటే మరొక అల్పపీడనంతో రైతుల గుండెల్లో గుబులు ఏర్పడింది. వరి పంట నీటిలో మునిగితే కేవలం ఐదు రోజులు మాత్రమే బతుకుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆ రోజుల వ్యవధి కూడా దాటి పోతుండటంతో రైతులు బెంబేలెత్తుతున్నారు. బుధవారం మళ్లీ వర్షం రావటంతో రైతులకు తమ పంటలు బతుకుతాయన్న ఆశలకు నీళ్లు వదిలేస్తున్నారు. గుడ్లవల్లేరు మండలంలో 3,430 ఎకరాల వరి పంట మునకొచ్చిందని అధికారులు తమ నివేదికలో ప్రభుత్వానికి వెల్లడించారు. అయితే అంతకు మించిన పంట వర్షపునీటిలో నానుతూ కుళ్లిపోతుందని రైతులు వాపోతున్నారు. మండలంలోని వడ్లమన్నాడు, డోకిపర్రు, విన్నకోట, చినగొన్నూరు ప్రాంతాల్లో ఏడు వేల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగిందని రైతులు ఆరోపిస్తున్నారు. తమకు ఎకరానికి రూ.15వేల నష్ట పరిహారం ప్రభుత్వం ఇస్తేనే తమ నష్టం భర్తీ అవుతుందని చెబుతున్నారు. కేవలం అస్తవ్యస్త డ్రెయినేజీల వ్యవస్థ వల్లనే తమ పొలాలకు ఎగువ ప్రాంతం నుంచి ప్రవాహం వచ్చి పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీరు ఎగదన్నటంతో పొలాలు మరింతగా మునకనకు గురవుతున్నాయని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

ఎకరాకు రూ.15 వేల పరిహారం ఇవ్వాలి



వరి రైతులకు ఎకరానికి రూ.15 వేల నష్ట పరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలి. నీటిలో ఐదు రోజులుగా వరి పంట కుళ్లిపోతోంది. రైతులు అగచాట్లు పడుతుంటే పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి. కంటికి రెప్పలా కాపాడుకున్న పంటలు మునిగిపోతుంటే ఎలా కాపాడుకోవాలో అర్థం కావటం లేదు.

– సోమగాని కొండలరావు, రైతు, డోకిపర్రు, గుడ్లవల్లేరు మండలం

మరొక అల్ప పీడనంతో బెంబేలు



మా పంట పొలాలు ఇప్పటి దాకా వర్షం నీటిలో నానుతున్నాయి. మరొక అల్ప పీడనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ సమాచారం ఇచ్చారు. దీంతో దిక్కు తోచని పరిస్థితి ఏర్పడింది. ఒక వైపు కుళ్లిపోతున్న పొలాలను ఎలా కాపాడుకోవాలో ఆలోచిస్తుంటే.. మళ్లీ వర్షాలు పడుతున్నాయి.

– కోటప్రోలు బాబూరావు, రైతు, చినగొన్నూరు, గుడ్లవల్లేరు మండలం



దొండపాడులో కుళ్లిన వరిపైరును వ్యవసాయశాఖ అధికారులకు చూపుతున్న రైతు



గుడ్లవల్లేరు చినగొన్నూరులో పొలాల మునక



భద్రిరాజుపాలెంలో ముంపు నుంచి బయట పడిన కంద పంట

క్లుప్తంగా

బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం



మోపర్రు(పెదపారుపూడి): భారీవర్షాలకు సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం పూర్తిగా కనిపిస్తోందని మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని మోపర్రు, వింజరంపాడు గ్రామాల్లో వన్నేరు, డ్రెయిన్ వల్లన దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. నీటిలో మునిగి దెబ్బతిన్న బాధిత కుటుంబాలను బుధవారం ఆయన పరామర్శించారు. మోపర్రు ఎస్సీ కాలనీ ఇళ్లలోనే నీళ్లు నిల్వ ఉండటంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని బాధితులు అనిల్‌కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఇబ్బంది లేకుండా సహాయక చర్యలు చేపట్టేవారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలను ఆదుకోవటంలో విఫలమైందన్నారు. వన్నేరు డ్రెయిన్‌కు మూడు చోట్ల గండ్లుపడి నీళ్లు అన్నీ గ్రామాన్ని జలదిగ్బంధం చేస్తున్న అధికారులు కనీస చర్యలు తీసుకోపోతే ఎలా అని మండిపడ్డారు. బాధితులను గ్రామం నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించి రక్షణ కల్పించాలన్నారు. వింజరంపాడు నీట మునిగిన పొలాలను పరిశీలించారు. రైతులకు, ప్రజలకు తమ వంతు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్ వైఎస్సార్ సీపీ నాయకులు జూపల్లి శేఖర్, బోయిన శివయ్య, వెంకట్రావు, జాజుల చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన పంటల పరిశీలన

పమిడిముక్కల: మండలంలోని కపిలేశ్వరపురం, ముళ్లపూడి, వేల్పూరు, ఐనంపూడి గ్రామాల్లో ముంపునకు గురైన వరిపంటను బుధవారం జిల్లా రిపోర్స్ సెంటర్ అధికారులు పరిశీలించారు. రైతులను నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఆర్సీ డీడీ జ్యోతి రమణి మాట్లాడుతూ ముంపునకు గురైన పొలాలకు ఎకరాకు 20 కేజీల పొటాష్, 10 కిలోల పొటాషియం బూస్టర్‌గా వేసుకోవాలని రైతులకు సూచించారు. ఏడీఏ శ్రీనివాస్, ఏఓలు గణేష్‌రెడ్డి, పద్మజ పాల్గొన్నారు.

మొవ్వలో..

మొవ్వ: మండలంలోని చినముత్తేవి, పాలంకిపాడులో నీటమునిగిన పంటలను ఏపీ కౌలు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి శీలం నారాయణరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ పొలాల్లోని నీరు బయటికి పోలేదని, పొలాలు చెరువులను తలపిస్తున్నాయన్నారు. రైతులకు ఎకరాకు రూ.20 వేల నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి



గుడివాడ టౌన్: కృష్ణా జిల్లా పరిధిలోని వరద ముంపు బారినపడిన గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సమావేశం హాల్లో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నందివాడ మండలం అరిపిరాల, పోలాసిపానిపాలెం, రామాపురం, ఇలపర్రు గ్రామాలు బుడమేరు వరద ముంపు బారిన పడే అవకాశాలున్నాయన్నారు. అరిపిరాల గ్రామానికి సాంఘిక సంక్షేమ అధికారి షాహిద్‌బాబు, పోలాసిపానిపాలెం గ్రామానికి మార్కెట్ యార్డు ఎండీ మురళి కిషోర్, రామాపురం గ్రామానికి అటవీశాఖ అధికారి కె.రాజశేఖరరావు, ఇలపర్రు గ్రామానికి సర్వశిక్ష ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ కె.రాములు నాయక్ ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తారన్నారు. ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా చూడాలని సూచించారు. ఈ గ్రామాల ప్రజలను బస్సులు, బోట్లు సాయంతో నందివాడ హైస్కూల్, గుడివాడలోని పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ జి.బాలసుబ్రహ్మణ్యం, నందివాడ తహసీల్దార్ మల్లిక పాల్గొన్నారు.

జిల్లా యంత్రాంగం అప్రమత్తం

మోపర్రు(పెదపారుపూడి): జిల్లాలో వరదాల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాల్లోని ప్రజలను రక్షించేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని జిల్లా కలెక్టర్ డీకే బాలజీ తెలిపారు. మండలంలోని మోపర్రు గ్రామంలో బుధవారం జిల్లా ఎస్పీ గంగాధర్ రావుతో కలిసి వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. మోపర్రు గ్రామాన్ని తక్షణమే ఖాళీ చేయించి ప్రజలను దగ్గరలో ఉన్న పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుడమేరు పొంగి ప్రవహించటం ద్వారా పరిసర ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలకు రావాలని కోరారు. తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక



ఫణికుమార్,



అబుసిబ్‌తైన్



వీరంకి వెంకటేశ్వరరావు,



హెచ్‌ఎం పిచ్చియ్య



కె.పవన్‌కుమార్



పి.వి.సత్యనారాయణ



రామోజీరావు



వెంకటరత్నం

పమిడిముక్కల: మండలం నుంచి ముగ్గురు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. అగినపర్రు హైస్కూల్ హెచ్‌ఎం ఎస్‌వీఎస్ఎస్ ఫణికుమార్, సోషల్ టీచర్ మీర్జా అబుసిబ్‌తైన్, వీరంకి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వీరంకి వెంకటేశ్వరావును ఉత్తమ ఉపాధ్యాయులగా ఎంపిక చేసినట్లు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఈ ముగ్గురికి అవార్డులు అందజేయనున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై నవారిని డీవైఈఓ పద్మారాణి, ఎంఈఓ-2 శ్రీనివాస్, ఎంపీపీ కాసాని వేద సుప్రజ, జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకట రమణకుమారి అభినందించారు.

మండవల్లిలో..

మండవల్లి: అయ్యవారి రుద్రవరం మండల ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం చిరిగిరి పిచ్చియ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. గురువారం ఏలూరు జెడ్పీ హాల్లో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న సందర్భంగా హెచ్‌ఎంను సర్పంచ్ బోనం శేషగిరి, ఉప సర్పంచ్ ఇంటి నాగరాజు, ఉపాధ్యాయులు ఎస్.జయశ్రీ, ఎస్ఎంసీ చైర్మన్ వట్టిప్రోలు విజయశాంతి అభినందించారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: గుడివాడ పురపాలక సంఘ పరిధిలోని పాఠశాలల్లో పనిచేస్తున్న ఇద్దరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. స్థానిక ఆంధ్ర నలంద మున్సిపల్ హైస్కూల్లో మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్ పీవీ సత్యనారాయణ, స్థానిక రాజేంద్రనగర్‌లోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల(పార్కు స్కూల్) హెచ్‌ఎం కూరాకుల పవన్‌కుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. వీరిని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.

కైకలూరులో..

కైకలూరు: ఏలూరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా కైకలూరు మండలం గోనెపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేస్తున్న విశ్వనాథుని రామోజీ రావు ఎంపికయ్యారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం రోజున అవార్డు అందించనున్నారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా మండలానికి చెందిన నేతల వెంకటరత్నం ఎంపికయ్యారు. ఈ మేరకు ఏలూరు డీఈఓ ఎస్.అబ్రహం బుధవారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయానికి తెలియజేశారు. వెంకటరత్నం పెదగొన్నూరు శ్రీకాజా లక్ష్మీనారాయణ మెమోరియల్ జెడ్పీ హైస్కూల్లో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.

■ నవరాత్రి ఉత్సవాల రాతా ఏర్పాటు

గుడివాడ టౌన్: స్థానిక బంటుమిల్లి రోడ్‌లో పట్టణ వర్తక వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాల రాతా ఏర్పాటు పూజలు బుధవారం నిర్వహించారు. ఆర్యవైశ్య మహాసభ, ఆర్యవైశ్య సంఘం, వ్యాపారుల సంయుక్త ఆధ్వర్యంలో నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

■ సేవా సంస్థల దాతృత్వం

పామర్రు(తోట్లవల్లూరు): తోట్లవల్లూరు మండలం పిల్లివారి లంక గ్రామానికి చెందిన వరద బాధితులు 200 మంది బద్రిరాజుపాలెం వసతి గృహంలో ఉంటున్నారు. వీరికి బుధవారం ఉదయం క్లబ్ సభ్యుల అల్పాహారం అందజేశారు. పాములలంక వరద బాధితులు తోట్లవల్లూరులోని జెడ్పీ హైస్కూల్లో ఉన్న 400 మందికి భోజనం వండించి పెట్టారు. పామర్రు లయన్స్ క్లబ్ అధ్యక్షులు నవులూరు వీరవెంకయ్య, నాయకులు కె.చంద్రశేఖర్‌రావు, నాగేశ్వరరావు, రమేష్, లంకపల్లి శ్రీనివాసరావు, స్వర్ణలత పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

■ వృద్ధులను ఆదరించాలి



గుడివాడ టౌన్: వృద్ధాశ్రమంలో ఉండేవారిపై ఆదరణ కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి పి.గాయత్రి అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు స్థానిక బేతవోలులోని వృద్ధాశ్రమంలో బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ఆదరణ కోల్పోయిన వీరికి సమాజం అండగా ఉండాలని వారిలో ధైర్యాన్ని నింపేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు.

■ పామర్రులో..

పామర్రు: వసతి గృహాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే మండల న్యాయ సేవాధికారి కమిటీ నందు సంప్రదించి న్యాయం పొందాలని గుడివాడ జూనియర్ సివిల్ జడ్జి పి.గాయత్రి అన్నారు. స్థానిక బీసీ బాలికల వసతి సంక్షేమ గృహాన్ని బుధవారం తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు, విద్యార్థినులపై జరుగుతున్న దాడులు, హత్యాయత్నాలను దృష్టిలో ఉంచుకుని ఏ విధమైన ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా శ్రద్ధ వహించాలన్నారు.

■ 23 అడుగులకు చేరిన బుడమేరు నీటి ప్రవాహం

గుడివాడరూరల్: అల్పపీడన ప్రభావంతో విస్తారంగా కురిసిన వర్షాలకు బుడమేరు ఉగ్రరూపం దాల్చి ఆందోళన కలిగిస్తుంది. గత 30ఏళ్లలో ఎన్నడూ చూడని విధంగా బుడమేరు ప్రవహిస్తుందని పరిసర గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. విజయవాడ నుంచి వరద నీరు బుడమేరులోకి చేరడంతో మంగళవారం 22 అడుగుల ఉన్న బుడమేరు బుధవారానికి 23అడుగులకు చేరి నిలకడగా ప్రవహిస్తుందని అధికారులు తెలిపారు.

■ ఆహార ప్యాకెట్ల అందజేత

గుడివాడరూరల్: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచన మేరకు ఆయన సోదరుడు కామేపల్లి తులసీబాబు, టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో వరద, ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఆరు వేల ఆహార ప్యాకెట్లను బుధవారం అందజేశారు. టీడీపీ నాయకులు కడియాల గణేష్, మహేష్, పార్టీ మండల అధ్యక్షుడు సన్యాసిరావు పాల్గొన్నారు.

■ విచారణపై సందేహాలుంటే అడగండి

చిలకలపూడి(మచిలీపట్నం): గుడ్లవల్లేరులోని శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న విచారణలో సందేహాలు ఉంటే విద్యార్థిని, విద్యార్థులు తెలియజేయాలని జిల్లా పోలీస్ కార్యాలయం బుధవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. ఈ నెల 5వ తేదీ గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల్లోపు కళాశాలలో విచారణ చేస్తున్న కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సీఈఆర్‌టీ)ను కలిసి నేరుగా అనుమానాలు, సందేహాలను తెలియజేయవచ్చని సూచించారు.

■ రోడ్లపైకి వర్షం నీరు

గుడివాడ టౌన్: వర్షాల కారణంగా పట్టణ శివారు ప్రాంతమైన దనియాలపేటలో రోడ్లపైకి నీరు చేరింది. బుడమేరు ఉధృతంగా ఉండడంతో పంటకాల్వలు పూర్తి స్థాయిలో ప్రవహిస్తున్న నేపథ్యంలో వర్షం నీరు దనియాలపేట కాలనీలోనే తిష్టవేశాయి. చంద్రయ్య డ్రెయిన్ సైతం పూర్తి స్థాయిలో నిండి ప్రవహిస్తున్న నేపథ్యంలో నీరు బయటకు వెళ్లే అవకాశం లేదని స్థానికులు తెలిపారు.

■ వాహనాలు వెళ్లకుండా బారికేడ్ల ఏర్పాటు

గుడివాడరూరల్: గుడివాడ నుంచి హనుమాన్‌జంక్షన్, ఏలూరు ప్రాంతాలకు వాహనాలు వెళ్లకుండా ముందస్తుగానే అన్ని చర్యలు చేపడుతున్నామని ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. పట్టణ శివారులో ఉన్న నాగవరప్పాడు సెంటర్‌లో బుధవారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో బారికేడ్లు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ నందివాడ మండలం పుట్టగుంట వద్ద బుడ మేరు ఉధృతంగా ప్రవహిస్తున్నందున పట్టణ శివారులో నాగవరప్పాడు వద్ద వాహనాలను మళ్లిస్తున్నామన్నారు.

■ ముగిసిన గంగానమ్మ జాతర

కైకలూరు: గంగానమ్మ జాతర ముగింపు సందర్భంగా బుధవారం కైకలూరు బైపాస్ రోడ్ ప్రారంభంలోని అమ్మవారి ఆలయం వద్ద రెండు వేల మందికి అన్న సమారాధన నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు విచ్చేసి వడ్డన చేశారు. కూటమి నాయకులు, ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ, కొల్లి బాబీ, పూల రాజీ, కీర్తి వెంకట రామప్రసాద్, కమిటీ సభ్యులు నరసింహారావు, పూర్ణచంద్రరావు, అంజిబాబు, సుబ్బారావు పాల్గొన్నారు.

■ కూలిన భారీ వృక్షం

కైకలూరు: కైకలూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రయాణికులకు నీడను అందిస్తున్న భారీ వృక్షం బుధవారం నేలకొరిగింది. ఆ సమయంలో ప్రయాణికులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

■ ఆహార ప్యాకెట్ల పంపిణీ

ముదినేపల్లి రూరల్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం స్థానిక మంగినేని ఫ్లెవ్లుడ్స్, లక్ష్మీ ట్రేడర్స్ నిర్వాహకులు ఆహార ప్యాకెట్లను బుధవారం తయారు చేసి విజయవాడకు పంపించారు. విజయవాడ సింగ్‌నగర్‌లో వరద బాధితులకు 1,500 మందికి బిర్యానీ ప్యాకెట్లు తయారు చేసి పంపిస్తున్నట్లు నిర్వాహకులు మంగినేని వెంకట్రావు, మహేష్ తెలిపారు. ముదినేపల్లి, గురజ, రజకసేవా సంఘాల సభ్యులు విజయవాడ వరద బాధితులకు వెయ్యి దద్దోజనం ప్యాకెట్లను పంపించినట్లు సంఘం అధ్యక్షులు యలకుర్తి నాగరాజు, శ్రీనివాసరావు, సత్యనారాయణ, సుబ్బారావు తెలిపారు.

■ మునిగిన పీహెచ్‌సీ ప్రాంగణం

మండవల్లి: మండవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలోకి బుధవారం వర్షం నీరు భారీగా చేరింది. నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా మోకాళ్ల లోతు నీరు చేరడంతో పేషెంట్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పీహెచ్‌సీలోకి రాకపోకలు సాగించడానికి పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి వర్షం నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

క్లుప్తంగా

బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం



మోపర్రు(పెదపారుపూడి): భారీవర్షాలకు సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం పూర్తిగా కనిపిస్తోందని మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని మోపర్రు, వింజరంపాడు గ్రామాల్లో వన్నేరు, డ్రెయిన్ వల్లన దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. నీటిలో మునిగి దెబ్బతిన్న బాధిత కుటుంబాలను బుధవారం ఆయన పరామర్శించారు. మోపర్రు ఎస్సీ కాలనీ ఇళ్లలోనే నీళ్లు నిల్వ ఉండటంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని బాధితులు అనిల్‌కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఇబ్బంది లేకుండా సహాయక చర్యలు చేపట్టేవారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలను ఆదుకోవటంలో విఫలమైందన్నారు. వన్నేరు డ్రెయిన్‌కు మూడు చోట్ల గండ్లుపడి నీళ్లు అన్నీ గ్రామాన్ని జలదిగ్బంధం చేస్తున్న అధికారులు కనీస చర్యలు తీసుకోపోతే ఎలా అని మండిపడ్డారు. బాధితులను గ్రామం నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించి రక్షణ కల్పించాలన్నారు. వింజరంపాడు నీట మునిగిన పొలాలను పరిశీలించారు. రైతులకు, ప్రజలకు తమ వంతు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్ వైఎస్సార్ సీపీ నాయకులు జూపల్లి శేఖర్, బోయిన శివయ్య, వెంకట్రావు, జాజుల చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన పంటల పరిశీలన

పమిడిముక్కల: మండలంలోని కపిలేశ్వరపురం, ముళ్లపూడి, వేల్పూరు, ఐనంపూడి గ్రామాల్లో ముంపునకు గురైన వరిపంటను బుధవారం జిల్లా రిసోర్స్ సెంటర్ అధికారులు పరిశీలించారు. రైతులను నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఆర్సీ డీడీ జ్యోతి రమణి మాట్లాడుతూ ముంపునకు గురైన పొలాలకు ఎకరాకు 20 కేజీల పొటాష్, 10 కిలోల పొటాషియం బూస్టర్‌గా వేసుకోవాలని రైతులకు సూచించారు. ఏడీఏ శ్రీనివాస్, ఏఓలు గణేష్‌రెడ్డి, పద్మజ పాల్గొన్నారు.

మొవ్వలో..

మొవ్వ: మండలంలోని చినముత్తేవి, పాలంకిపాడులో నీటమునిగిన పంటలను ఏపీ కౌలు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి శీలం నారాయణరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ పొలాల్లోని నీరు బయటికి పోలేదని, పొలాలు చెరువులను తలపిస్తున్నాయన్నారు. రైతులకు ఎకరాకు రూ.20 వేల నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి



గుడివాడ టౌన్: కృష్ణా జిల్లా పరిధిలోని వరద ముంపు బారినపడిన గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సమావేశం హాల్లో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నందివాడ మండలం అరిపిరాల, పోలాసివానిపాలెం, రామాపురం, ఇలపర్రు గ్రామాలు బుడమేరు వరద ముంపు బారిన పడే అవకాశాలున్నాయన్నారు. అరిపిరాల గ్రామానికి సాంఘిక సంక్షేమ అధికారి షాహిద్‌బాబు, పోలాసివానిపాలెం గ్రామానికి మార్కెట్ యార్డు ఎండీ మురళి కిషోర్, రామాపురం గ్రామానికి అటవీశాఖ అధికారి కె.రాజశేఖరరావు, ఇలపర్రు గ్రామానికి సర్వశిక్ష ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ కె.రాములు నాయక్ ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తారన్నారు. ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా చూడాలని సూచించారు. ఈ గ్రామాల ప్రజలను బస్సులు, బోట్లు సాయంతో నందివాడ హైస్కూల్, గుడివాడలోని పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ జి.బాలసుబ్రహ్మణ్యం, నందివాడ తహసీల్దార్ మల్లిక పాల్గొన్నారు.

జిల్లా యంత్రాంగం అప్రమత్తం

మోపర్రు(పెదపారుపూడి): జిల్లాలో వరదాల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాల్లోని ప్రజలను రక్షించేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని జిల్లా కలెక్టర్ డీకే బాలజీ తెలిపారు. మండలంలోని మోపర్రు గ్రామంలో బుధవారం జిల్లా ఎస్పీ గంగాధర్ రావుతో కలిసి వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. మోపర్రు గ్రామాన్ని తక్షణమే ఖాళీ చేయించి ప్రజలను దగ్గరలో ఉన్న పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుడమేరు పొంగి ప్రవహించటం ద్వారా పరిసర ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలకు రావాలని కోరారు. తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కన్నీటి వరద

- ఐదో రోజూ ముంపులోనే వరి పొలాలు మరొక అల్పపీడనంతో
- రైతన్న గుండెల్లో గుబులు

ఇటీవల కురిసిన భారీ వర్షపు నీరు ఒక పక్క, మరోపక్క వరద నీరు వరి పొలాల్లో చేరి పంటలు నానుతున్నాయి. గుడివాడ, పామర్రు నియోజకవర్గాల్లో ఐదు రోజులు గడిచినా ఇంత వరకు పంట పొలాల్లో చేరిన వరద నీరు బయటకు పోలేదు. బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఓ మోస్తరుగా కురిసిన వర్షంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.



గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడులో చెరువును తలపిస్తున్న వరి పొలాలు



గుడివాడ మండలంలో వరదనీటిలో పంట పొలాలు

గుడివాడరూరల్: నందివాడ మండలంలో బుడమేరు ఉధృతికి పుట్టగుంట, చిన లింగాల, చేదుర్తిపాడు, అరిపిరాల, రామాపురం, ఇలపర్రు, కుదరవల్లి గ్రామాల్లో పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయి. వరి పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. పొలాల్లో ఉన్న నీరు బయటకు వచ్చే సరికి వరి పైరు కుళ్లిపోయి పనికి రాకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బయటపడుతున్న పంట పొలాలు

పామర్రు(తోట్లవల్లూరు): లంక గ్రామాలను ముంచెత్తిన కృష్ణమ్మ వరద బుధవారం నాలుగు లక్షల క్యూసెక్కులకు తగ్గడంతో వరద నీటి నుంచి పంట పొలాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. కృష్ణానది గర్భంలో పాములలంక, పిల్లివానిలంక, తుమ్మలపచ్చికలంక, కాళింగదిబ్బలంక, తోడేళ్లదిబ్బలంక, పొట్టిదిబ్బలంక, ములకలపల్లిలంక, కనిగిరిలంక గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో 1,133 కుటుంబాలు, 3,124 మంది జనాభా ఉన్నారు. వ్యవసాయం, పశుపోషణే ఆధారంగా ఆయా గ్రామాల ప్రజలు జీవనం సాగిస్తుంటారు. కృష్ణా కరకట్ట వెంబడి రొయ్యూరు, వల్లూరుపాలెం, తోట్లవల్లూరు, భద్రిరాజుపాలెం, చాగంటిపాడు, కళ్లంవారిపాలెం, దేవరపల్లి, గురివిందపల్లి, ఐలూరు గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల రైతులు లంకల్లోని వేలాది ఎకరాల్లో వాణిజ్య పంటలైన కంద, పసుపు, అరటి, తమలపాకు, చెరకు, కూరగాయలు, బొప్పాయి, జామ వంటి పంటలను పండిస్తారు. ఉద్యానశాఖ అంచనా ప్రకారం సుమారు 5,300 ఎకరాల్లో ఆయా పంటలను రైతులు సాగు చేస్తున్నారు. లంకల్లో సాగవుతున్న పంట పొలాలను వరద నీరు చుట్టుముట్టింది.

దెబ్బతిన్న పంటలు

వరద బీభత్సానికి నదీ పరివాహక ప్రాంతాల్లోని వాణిజ్య పంటలన్నీ పూర్తి స్థాయిలో దెబ్బతిన్నాయి. వల్లూరుపాలెం లంకలో వరద ముంపునకు గురై వరద నీటి నుంచి బయట పడిన పసుపు పంటలను చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు. పసుపు పంట వేసి మూడు నెలలు అయిందని, ఇప్పటి వరకు ఎకరానికి రూ.1.50 లక్షల వరకు ఖర్చు చేశామని వరద కారణంగా పంట పూర్తిగా పాడైపోయిందని రైతులు వాపోతున్నారు. ఈ నష్టాన్ని ప్రభుత్వం అంచనా వేసి రైతులకు పంట నష్టం ఇప్పించాలని వేడుకుంటున్నారు. మండలంలోని భద్రిరాజుపాలెంలో వేసిన కంద పంట వరద నీటి నుంచి బయట పడింది. రెండు మూడు రోజులు నీళ్లలోనే పంట నాని ఉండటంతో దుంప కుళ్లే ప్రమాదం ఉంటుందని రైతులు తెలిపారు.

కొనసాగుతున్న పునరావాస కేంద్రాలు

తోట్లవల్లూరు, వల్లూరు పాలెం, చాగంటి పాడు, భద్రిరాజుపాలెంలో లంక గ్రామాల వరద బాధితుల పునరావాస కేంద్రాలు బుధవారం కూడా కొనసాగాయి. స్థానికులతో పాటు పలు స్వచ్ఛంద సేవా సంస్థలు, క్లబ్ సభ్యులు దాతల సహకారాలతో వరద బాధితులకు ఆహారం, తాగునీరు తదితర సౌకర్యాలను సమకూర్చుతున్నారు. వరద పూర్తి స్థాయిలో తగ్గే వరకు వరద బాధితుల కోసం పునరావాస కేంద్రాలను నిర్వహించనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

రైతులను ఆదుకునేందుకు చర్యలు

వ్యవసాయశాఖ ఏడీఏ రమాదేవి

గుడివాడ రూరల్: గుడివాడ నియోజకవర్గంలో వర్షాలకు వరిపంట దెబ్బతిని నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని వ్యవసాయశాఖ ఏడీఏ రమాదేవి తెలిపారు. గుడివాడ, నందివాడ మండలాల్లో వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు, అధికారులతో కలసి నీట మునిగిన పంట పొలాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గుడివాడ మండలంలోని దొండపాడులో నీట మునిగి కుళ్లిపోయిన వరి పంటను ఏడీఏకు ఆ గ్రామ రైతులు చూపించి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ చాలా గ్రామాల్లో వరిపంట నీట మునిగి నీరు బయటకు పోయే అవకాశం మార్గం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీలైనంత త్వరగానే నీటిని బయటకు పోయే మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు. ఎవరూ అధైర్యపడవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఓ అనంతలక్ష్మి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ కె.నాగేంద్ర, మచిలీపట్నం ఏఆర్ఎస్ పి.శ్రీలత, ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ కె.లహరి పాల్గొన్నారు.



దొండపాడులో కుళ్లిన వరిపైరును వ్యవసాయశాఖ అధికారులకు చూపుతున్న రైతు

వర్షం నీటిలో కుళ్లుతున్న వరి

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండలంలో కురిసిన భారీ వర్షాలకు వరి పొలాలు వర్షపు నీటిలో రోజుల తరబడి మునిగి ఉన్నాయి. దీంతో వరి పైరు కుళ్లిపోవటంతో రైతులకు తీరని నష్టం వాటిల్లింది. ఇదిలా ఉంటే మరొక అల్పపీడనంతో రైతుల గుండెల్లో గుబులు ఏర్పడింది. వరి పంట నీటిలో మునిగితే కేవలం ఐదు రోజులు మాత్రమే బతుకుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆ రోజుల వ్యవధి కూడా దాటి పోతుండటంతో రైతులు బెంబేలెత్తుతున్నారు. బుధవారం మళ్లీ వర్షం రావటంతో రైతులకు తమ పంటలు బతుకుతాయన్న ఆశలకు నీళ్లు వదిలేస్తున్నారు. గుడ్లవల్లేరు మండలంలో 3,430 ఎకరాల వరి పంట మునకెచ్చిందని అధికారులు తమ నివేదికలో ప్రభుత్వానికి వెల్లడించారు. అయితే అంతకు మించిన పంట వర్షపునీటిలో నానుతూ కుళ్లిపోతుందని రైతులు వాపోతున్నారు. మండలంలోని వడ్లమన్నాడు, డోకిపర్రు, విన్నకోట, చినగొన్నూరు ప్రాంతాల్లో ఏడు వేల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగిందని రైతులు ఆరోపిస్తున్నారు. తమకు ఎకరానికి రూ.15వేల నష్ట పరిహారం ప్రభుత్వం ఇస్తేనే తమ నష్టం భర్తీ అవుతుందని చెబుతున్నారు. కేవలం అస్తవ్యస్త డ్రెయినేజీల వ్యవస్థ వల్లనే తమ పొలాలకు ఎగువ ప్రాంతం నుంచి ప్రవాహం వచ్చి పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీరు ఎగదన్నటంతో పొలాలు మరింతగా మునకనకు గురవుతున్నాయని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

ఎకరాకు రూ.15 వేల పరిహారం ఇవ్వాలి



వరి రైతులకు ఎకరానికి రూ.15 వేల నష్ట పరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలి. నీటిలో ఐదు రోజులుగా వరి పంట కుళ్లిపోతోంది. రైతులు అగచాట్లు పడుతుంటే పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి. కంటికి రెప్పలా కాపాడుకున్న పంటలు మునిగిపోతుంటే ఎలా కాపాడుకోవాలో అర్థం కావటం లేదు.

– సోమగాని కొండలరావు, రైతు, డోకిపర్రు, గుడ్లవల్లేరు మండలం

మరొక అల్ప పీడనంతో బెంబేలు



మా పంట పొలాలు ఇప్పటి దాకా వర్షం నీటిలో నానుతున్నాయి. మరొక అల్ప పీడనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ సమాచారం ఇచ్చారు. దీంతో దిక్కు తోచని పరిస్థితి ఏర్పడింది. ఒక వైపు కుళ్లిపోతున్న పొలాలను ఎలా కాపాడుకోవాలో ఆలోచిస్తుంటే.. మళ్లీ వర్షాలు పడుతున్నాయి.

– కోటప్రోలు బాబూరావు, రైతు, చినగొన్నూరు, గుడ్లవల్లేరు మండలం



గుడ్లవల్లేరు చినగొన్నూరులో పొలాల మునక



భద్రిరాజుపాలెంలో ముంపు నుంచి బయట పడిన కంద పంట

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక



ఫణికుమార్,



అబుసిబ్‌తైన్



వీరంకి వెంకటేశ్వరరావు,



హెచ్‌ఎం పిచ్చియ్య



కె.పవన్‌కుమార్



పి.వి.సత్యనారాయణ



రామోజీరావు



వెంకటరత్నం

పమిడిముక్కల: మండలం నుంచి ముగ్గురు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. అగినపర్రు హైస్కూల్ హెచ్‌ఎం ఎస్‌వీఎస్ఎస్ ఫణికుమార్, సోషల్ టీచర్ మీర్జా అబుసిబ్‌తైన్, వీరంకి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వీరంకి వెంకటేశ్వరావును ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసినట్లు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఈ ముగ్గురికి అవార్డులు అందజేయనున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని డీవైఈఓ పద్మారాణి, ఎంఈఓ–2 శ్రీనివాస్, ఎంపీపీ కాసాని వేద సుప్రజ, జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకట రమణకుమారి అభినందించారు.

మండవల్లిలో..

మండవల్లి: అయ్యవారి రుద్రవరం మండల ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం చిరిగిరి పిచ్చియ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. గురువారం ఏలూరు జెడ్పీ హాల్లో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న సందర్భంగా హెచ్‌ఎంను సర్పంచ్ బోనం శేషగిరి, ఉప సర్పంచ్ ఇంటి నాగరాజు, ఉపాధ్యాయులు ఎస్.జయశ్రీ, ఎస్ఎంసీ చైర్మన్ వట్టిప్రోలు విజయశాంతి అభినందించారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: గుడివాడ పురపాలక సంఘ పరిధిలోని పాఠశాలల్లో పనిచేస్తున్న ఇద్దరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. స్థానిక ఆంధ్ర నలంద మున్సిపల్ హైస్కూల్లో మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్ పీవీ సత్యనారాయణ, స్థానిక రాజేంద్రనగర్‌లోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల(పార్కు స్కూల్) హెచ్‌ఎం కూరాకుల పవన్‌కుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. వీరిని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.

కైకలూరులో..

కైకలూరు: ఏలూరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా కైకలూరు మండలం గోనెపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేస్తున్న విశ్వనాథుని రామోజీరావు ఎంపికయ్యారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం రోజున అవార్డు అందించనున్నారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా మండలానికి చెందిన నేతల వెంకటరత్నం ఎంపికయ్యారు. ఈ మేరకు ఏలూరు డీఈఓ ఎస్.అబ్రహం బుధవారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయానికి తెలియజేశారు. వెంకటరత్నం పెదగొన్నూరు శ్రీకాజా లక్ష్మీనారాయణ మెమోరియల్ జెడ్పీ హైస్కూల్లో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.

నవరాత్రి ఉత్సవాల రాతా ఏర్పాటు

గుడివాడ టౌన్: స్థానిక బంటుమిల్లి రోడ్‌లో పట్టణ వర్తక వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాల రాతా ఏర్పాటు పూజలు బుధవారం నిర్వహించారు. ఆర్యవైశ్య మహాసభ, ఆర్యవైశ్య సంఘం, వ్యాపారుల సంయుక్త ఆధ్వర్యంలో నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

■ వృద్ధులను ఆదరించాలి



గుడివాడ టౌన్: వృద్ధాశ్రమంలో ఉండేవారిపై ఆదరణ కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి పి.గాయత్రి అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు స్థానిక బేతవోలులోని వృద్ధాశ్రమంలో బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ఆదరణ కోల్పోయిన వీరికి సమాజం అండగా ఉండాలని వారిలో ధైర్యాన్ని నింపేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు.

■ పామర్రులో..

పామర్రు: వసతి గృహాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే మండల న్యాయ సేవాధికారి కమిటీ నందు సంప్రదించి న్యాయం పొందాలని గుడివాడ జూనియర్ సివిల్ జడ్జి పి.గాయత్రి అన్నారు. స్థానిక బీసీ బాలికల వసతి సంక్షేమ గృహాన్ని బుధవారం తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు, విద్యార్థినులపై జరుగుతున్న దాడులు, హత్యాయత్నాలను దృష్టిలో ఉంచుకుని ఏ విధమైన ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా శ్రద్ధ వహించాలన్నారు.

■ 23 అడుగులకు చేరిన బుడమేరు నీటి ప్రవాహం

గుడివాడరూరల్: అల్పపీడన ప్రభావంతో విస్తారంగా కురిసిన వర్షాలకు బుడమేరు ఉగ్రరూపం దాల్చి ఆందోళన కలిగిస్తుంది. గత 30ఏళ్లలో ఎన్నడూ చూడని విధంగా బుడమేరు ప్రవహిస్తుందని పరిసర గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. విజయవాడ నుంచి వరద నీరు బుడమేరులోకి చేరడంతో మంగళవారం 22 అడుగుల ఉన్న బుడమేరు బుధవారానికి 23అడుగులకు చేరి నిలకడగా ప్రవహిస్తుందని అధికారులు తెలిపారు.

■ ఆహార ప్యాకెట్ల అందజేత

గుడివాడరూరల్: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచన మేరకు ఆయన సోదరుడు కామేపల్లి తులసీబాబు, టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో వరద, ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఆరు వేల ఆహార ప్యాకెట్లను బుధవారం అందజేశారు. టీడీపీ నాయకులు కడియాల గణేష్, మహేష్, పార్టీ మండల అధ్యక్షుడు సన్యాసిరావు పాల్గొన్నారు.

■ విచారణపై సందేహాలుంటే అడగండి

చిలకలపూడి(మచిలీపట్నం): గుడ్లవల్లేరులోని శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న విచారణలో సందేహాలు ఉంటే విద్యార్థిని, విద్యార్థులు తెలియజేయాలని జిల్లా పోలీస్ కార్యాలయం బుధవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. ఈ నెల 5వ తేదీ గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల్లోపు కళాశాలలో విచారణ చేస్తున్న కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సీఈఆర్‌టీ)ను కలిసి నేరుగా అనుమానాలు, సందేహాలను తెలియజేయవచ్చని సూచించారు.

■ రోడ్లపైకి వర్షం నీరు

గుడివాడ టౌన్: వర్షాల కారణంగా పట్టణ శివారు ప్రాంతమైన దనియాలపేటలో రోడ్లపైకి నీరు చేరింది. బుడమేరు ఉధృతంగా ఉండడంతో పంటకాల్వలు పూర్తి స్థాయిలో ప్రవహిస్తున్న నేపథ్యంలో వర్షం నీరు దనియాలపేట కాలనీలోనే తిష్టవేశాయి. చంద్రయ్య డ్రెయిన్ సైతం పూర్తి స్థాయిలో నిండి ప్రవహిస్తున్న నేపథ్యంలో నీరు బయటకు వెళ్లే అవకాశం లేదని స్థానికులు తెలిపారు.

■ వాహనాలు వెళ్లకుండా బారికేడ్ల ఏర్పాటు

గుడివాడరూరల్: గుడివాడ నుంచి హనుమాన్‌జంక్షన్, ఏలూరు ప్రాంతాలకు వాహనాలు వెళ్లకుండా ముందస్తుగానే అన్ని చర్యలు చేపడుతున్నామని ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. పట్టణ శివారులో ఉన్న నాగవరప్పాడు సెంటర్‌లో బుధవారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో బారికేడ్లు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ నందివాడ మండలం పుట్టగుంట వద్ద బుడమేరు ఉధృతంగా ప్రవహిస్తున్నందున పట్టణ శివారులో నాగవరప్పాడు వద్ద వాహనాలను మళ్లిస్తున్నామన్నారు.

■ సేవా సంస్థల దాతృత్వం

పామర్రు(తోట్లవల్లూరు): తోట్లవల్లూరు మండలం పిల్లివారి లంక గ్రామానికి చెందిన వరద బాధితులు 200 మంది బద్రిరాజుపాలెం వసతి గృహంలో ఉంటున్నారు. వీరికి బుధవారం ఉదయం క్లబ్ సభ్యుల అల్పాహారం అందజేశారు. పాములలంక వరద బాధితులు తోట్లవల్లూరులోని జెడ్పీ హైస్కూల్లో ఉన్న 400 మందికి భోజనం వండించి పెట్టారు. పామర్రు లయన్స్ క్లబ్ అధ్యక్షులు నవులూరు వీరవెంకయ్య, నాయకులు కె.చంద్రశేఖర్‌రావు, నాగేశ్వరరావు, రమేష్, లంకపల్లి శ్రీనివాసరావు, స్వర్ణలత పాల్గొన్నారు.

■ కురుమద్దాలి గ్రామస్తుల సహకారం

పామర్రు మండలం కురుమద్దాలి గ్రామస్తులు తోట్లవల్లూరు మండలంలోని వరద బాధితులకు ఆహారం, తాగునీరుతో పాటు లంక గ్రామాల పశువులకు దాణా, గడ్డిని అందజేశారు. ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ద్వారా వీటిని బాధితులకు అందజేశారు. గ్రామస్తులు వెంకటేశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

■ దుస్తులు అందజేత

పామర్రు(తోట్లవల్లూరు): ఉయ్యూరు పట్టణానికి చెందిన ఉష డిజైనర్స్ అధినేతలు ఆలపాటి ఉషారాణి, కంభంపాటి ఝాన్సీ రాణి ఆధ్వర్యంతో తోట్లవల్లూరు మండలంలోని వరద బాధితులకు దుస్తులను బుధవారం అందజేశారు. .

■ ఆహారపదార్థాల పంపిణీ

పమిడిముక్కల: లంకపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో వరద బాధితులకు చెరుకూరి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం భార్య బేబీసరోజిని రూ.20వేల విలువైన దుస్తులు,ఆహార పదార్థాలు, బుధవారం అందజేశారు. దాత మొవ్వ రాము చేతుల మీదుగా పంపిణీ చేశారు.

మొవ్వ: బాధిత కుటుంబాలకు కూచిపూడి, మొవ్వకు చెందిన వాసవీ క్లబ్ తమ సహకారాన్ని అందజేసింది. ఆహారం పొట్లాలు, వాటర్ బాటిళ్లను అందజేశా రు. క్లబ్ ప్రెసిడెంట్లు జగన్మోహనరావు, జగదీష్ కృష్ణ, ట్రెజరర్ లక్ష్మీ పాల్గొన్నారు.